క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే...





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 362 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 26 డిసెంబర్ 2024




## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

● వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

**న్యూఢిల్లీ, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్ర బాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

# మాది పేదల ప్రభుత్వం

● పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
● మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
● వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు





**మెదక్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం

వివరాలు 2లో



## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటిండచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం



**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటనలో తీవ్ర ంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను పరా మర్శించారు నిర్మాత దిల్ రాజు, అల్లు అరవింద్, పుష్ప ప్రొడ్యూసర్ ఎలమంచిలి రవి. అనం తరం బాలుడు శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన నిర్మాతలు అతడి కుటుంబానికి రూ.2 కోట్లు పరిహారం అందజేస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శ్రీతేజ్. అల్లు అర్జున్ తరపున రూ.1 కోటి, పుష్ప 2 నిర్మా తలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వ నున్నట్లు తెలిపారు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవి శంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆసు పత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం బాలుడు తండ్రి భాస్కర్ తో మాట్లాడి అతడికి ధైర్యం చెప్పారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు సాయం చేయను న్నట్లు తెలిపారు. మైత్రీ మూవీస్ సంస్థ భారీ మొత్తంలో ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే.డిసెంబర్ 4న సంధ్య థియే టర్ వద్ద జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. అదే ఘటనలో రేవతి కుమారు డు శ్రీతేజ్ తీవ్రం గా గాయపడ్డాడు. దీంతో అతడిని కిమ్స్ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు హెల్త్ బులె టిన్స్ విడుదల చేస్తున్నారు. కిమ్స్ ఆసుపత్రి వర్గాలు.




## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

● తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు

# హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

● మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి
● పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే

వివరాలు 2లో

## బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్




## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

● అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి



**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేద్కర్‌కు సంబంధిం చిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసో డ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు దుర్మరణం




**యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

## హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్ధతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

### పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లా డారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడ మంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై 4న బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపో యేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పో లీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మాది పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు.శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

● **తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**సిద్దిపేట,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

## బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

● **వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి**

**హైదరాబాద్,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ



పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

## రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి : శ్రీనివాస్‌గౌడ్



**యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతు బంధు అమలుపై స్పష్టమైన హామీని నిలబెట్టుకోవాలి. యాదాద్రికి రాగానే రైతు బంధు హామీ గుర్తుకువస్తుంది. గ్రామాల వారిగా కలెక్టర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక తీసుకురావాలి. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. అప్పుడే ఎన్నికలకు వెళ్ళాలి. న్యాయ పరమైన చిక్కులకు ప్రభుత్వమే బాధ్యత వ్యవహరించాలి. రూపాయి ఖర్చు లేని హామీ రిజర్వేషన్ అమలు చేయాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ వద్ద రోప్ వే, సకల వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. టెంపుల్ సిటీలో 200 ఎకరాలు గటంలోనే కేటాయించాం. టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ. 2 కోట్లు కేటాయించాం. సినీ పరిశ్రమ తరలిస్తే ఊరుకోం. సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలి. రేపు వచ్చేది మా ప్రభుత్వమే, అన్నివిధాలా ఆదుకుంటాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం కేసీఆర్ హయాంలో పుంజుకుంది.. ఇప్పుడు కుదేలైంది అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన ' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్ నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు. 'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీని బయటికి తీసుకొస్తామని చెప్పింది. రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రచారం చేసింది. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తామని తెలిపింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా బీజేపీ నెరవేర్చలేదు. దేశాన్ని నాశనం చేశారు. పైగా వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తారు. వాళ్ల అబద్ధాలను జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని సంజయ్ సింగ్ అన్నారు.



# ఆర్టిఐ రక్షక్ ఉమెన్ రైట్స్ సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడిగా గౌలికర్ నవీన్ సూర్యవంశ్



**హైదరాబాద్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టిఐ రక్షక్ ఉమెన్ రైట్స్ సొసైటీ హైదరాబాద్ అధ్యక్షులుగా గౌలికర్ నవీన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు తనను హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన ఆర్టిఐ రక్షక్ ఉమెన్ రైట్స్ సొసైటీ కుటుంబ రాష్ట్ర అధ్యక్షుడు ఎరకల మహేందర్ గౌడ్ కి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నా నేను సమాజ సేవ చేయాలని, సంకల్పంతో హైదరాబాద్ కి సంబంధించిన సమస్యల పైన ఆర్టిఐలు వెయ్యడం ప్రభుత్వ దావకానాలు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకి ఏ విధమైన సమస్యలున్న చిత్తశుద్ధితో అంతర కరణ శుద్ధితో నా వంతుగా నేను ప్రయత్నిస్తాను ఎల్లవేళలా ప్రజలకి అందుబాటులో ఉంటానని ప్రతిజ్ఞ చేయుచున్నాను సదా మీ సేవలో గౌలికర్ నవీన్ సూర్యవంశం ఉంటానని వారన్నారు.

# యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకల్లో పాల్గొన్న వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్






**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** "వేలేరు మండల కేంద్రంలోని ప్రిన్సెస్ ఆఫ్ ది హోలీస్పిరిట్ మినిస్ట్రీస్ సెంటర్" "దైవజనులు వ్యవస్థాపకులు యం. కుమార్, దైవజనురాలు మేరీ ఆహ్వానం మేరకు సద్దాం హుస్సేన్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. దైవజనుల ఆధ్వర్యంలో వేలేరు మందిర ఆవరణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి.ఏసుక్రీస్తులోక రక్షకుడని మోక్షమునకు ఏకైక మార్గమని దైవజనులు ప్రబోధించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జననం చాలా గొప్పదని కొనియాడారు. వారు చూపిన సన్మార్గంలో నడిచి మనందరం ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చి శాంతితో బ్రతకాలని తెలియపరచారు. అనంతరం నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు శాలువాలతో ముఖ్య అతిథులను దైవజనులను సత్కరించారు. కుమార్ ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించి సద్దాం హుస్సేన్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవ భక్తులు జోగు సంపత్,మేక రాజు,గడ్డమీది శంకర్. జోగు ఉదయ్ కిరణ్, జోగు కొమురయ్య, సొంపల్లి రమేష్, వెంకటరాజం, మహేందర్,బొల్లం వెంకటమ్మ, సువర్ణ, మేక లచ్చుమ్మ, జ్యోత్స్న, రజిత, శారద, గాయత్రి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే...

- కరుణాపురం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం, కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి సతీమణి వినయరాణి పాల్గొన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, పేవాభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థన మందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్ రాజ్, పాస్టర్లు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు దందాను ప్రోత్సహిస్తున్న వైన్ షాపు లైసెన్స్ రద్దు చేయాలి

- ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి...
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**మొగులపల్లి, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బెల్ట్ దందాను ప్రోత్సహిస్తున్న వైన్ షాపుల లైసెన్సును రద్దు చేయాలంటూ. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. మొగులపల్లిలో రెండు మద్యం షాపుల యజమానులు సిండికేట్ గా ఏర్పడి మద్యం అమ్మకాల ముసుగులో బెల్టు దందాలను ప్రోత్సహిస్తూ సామాన్యులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని . మొగుళ్లపల్లిలోని శ్రీ సాయి తిరుమల వైన్స్ ప్రత్యేకంగా బెల్టు షాపుల కోసమే నడుపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే వైన్ షాప్ లైసెన్స్ రద్దు చేయాలని రెండు మద్యం షాపులను ఒక షాపు మద్యం కొనుగోలుదారుల కోసం అమ్మకాలు జరుపుతుండగా మరొక షాపు మాత్రం ప్రత్యేకంగా బెల్టు షాపుల కోసమే నడుపుతున్నారని ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుందని. సామాన్యులు తమ ఇష్టమైన మద్యం కొనుగోలు చేయడానికి వెళితే నచ్చిన బ్రాండ్ షాపులో ఉండదు అదే బెల్ట్ షాప్ లో మాత్రం అదే బ్రాండ్ ను ఎక్కువ ధరకు అమ్మకాలు జరుపుతున్నారని తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేసి మద్యం సేవించే పరిస్థితి సామాన్యులకు దాపురుస్తుందని. మండలంలో రెండు వందల నుండి మూడు వందలలోపు బెల్ట్ షాపులు నిరిచ్చగా నడుపుతున్నారని. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్టు దందాను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని, అంతేకాకుండా వైన్ షాప్ యజమానులు కొంతమంది వ్యక్తులను వైన్ షాప్ రైడర్లుగా నియమించుకొని వారితో ఎవరైనా పక్క మండలం నుండి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకు వస్తే వారి పైన దాడి చేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని మొగలపల్లి మండలంలోని వైన్ షాప్ లైసెన్సులను రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు పోలంపల్లి శంకర్, వనం రాజశేఖర్, వెంగళ ప్రశాంత్, బోడ శ్రీనివాస్, వెంగళ పవన్ ఉన్నారు.

# ఆకాశమంత ఎత్తైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రపంచంలోనే రారాజుగా పేరు గడించి, ఆకాశమంత ఎత్తు ఎదిగిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు, జీవకోటి ప్రాణులకు సర్వహక్కులతో పాటు అత్యంత విలువైన ఓటు హక్కును ప్రసాదించి పెట్టిన మహోన్నత వ్యక్తి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అలాంటి వ్యక్తిని అవమానించడం క్షమించరాని నేరమని, అట్టి మహనీయుని, కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజాక్షేత్రం సాక్షిగా క్షమాపణ వేడుకున్నారని పసునూరి మనోహర్ పేర్కొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకోని పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ సమీపంలోని బెరచా బాపిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ - కుమారస్వామి గారు పేద క్రైస్తవులకు చీరలను పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రారంభించి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు. నా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగుల కోసం అంబేద్కర్ ఈ క్లాసెస్ అనే ఆప్ యాప్ ద్వారా ఆన్లైన్ లో విద్యార్థి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశాన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్, చౌటపల్లి పిఏసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొలి పద్మ - కుమారస్వామి, పాస్టర్ డేవిడ్, మాసాని రవి, భాస్కర్, తో పాటు దైవజనులు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.




# వేలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం...





**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** వేలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా ఈరోజు సరిల్లా ప్రసాద్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేసినారు, 63వ జన్మదినం జరుపుకుంటున్న రాజేందర్ రావుకి ఆయురారోగ్యాలతో మరియు రాజకీయాల్లో మరిన్ని పదవులతో ముందుకు సాగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో సరళ ప్రసాద్ తో పాటు బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్, కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, కార్పొరేటర్ ఆకుల ప్రకాష్, మల్లికార్జున రాజేందర్, హర్ష మల్లేశం, ఆకుల నర్మదా, నరసయ్య, కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్, 43వ డివిజన్ ప్రజలు మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# క్రైస్తవ సోదరీ, సోదరీమణులకు 300 బ్లాంక్లీట్స్ పంపిణీ

- 28 చర్చిలలో బ్లాంక్లీట్స్ పంపిణీ







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ ఆదేశాలమేరకు కాజీపేట మండల పరిధి లోని కడిపికొండ, బట్టుపెల్లి, కొత్తపెల్లి, తరలపెల్లి,మడికొండ, కుమ్మరిగూడెం ల లో ఉన్నటువంటి చర్చిలలో బ్లాంక్లీట్స్ పంపిణీ చెయడం జరిగింది మొత్తం28 చర్చిలలో సుమారు 300 బ్లాంక్లీట్స్ పంపిణీ చేసిన జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కట్కూరి రేవంత్ ,వర్ధనపేట నియోజక వర్గ ఉపాధ్యక్షుడు బస్కే ప్రణయ్ ,ఆకారపు శివాజీ బస్కే రవి , జక్కుల రాజు ,బోగి కృష్ణ, హరిచందర్ శ్రీనివాస్ ఉదయ్ పలు డివిజన్ ల సినియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ...

**కురవి,డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి మండలంలోని తులస్యా తండాకు చెందిన ఇద్దరికీ సీ ఎం ఆర్ యఫ్ చెక్కులు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు తులీస్య తండా గ్రామ అధ్యక్షులు మూడు లింగ్యా నాయక్ చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండావాసులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్...



**కరీంనగర్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అనంతరం చిన్నారులతో మరియు పాస్టేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్టేట్ చైర్మన్ రెవ.ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్,కోశాధికారి నెల్సన్,కమిటీ సభ్యులు కాల్వ వినయ్ కుమార్,రేఖా ఫ్రాన్సిస్,సాగర్,ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నగరంలో ఘనంగా వేలిచేలా రాజేందర్ రావు జన్మదిన వేడుకలు...



**కరీంనగర్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు కరీంనగర్ లోని ఇందిరా చౌక్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వెలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా కరీముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన పార్టీ నాయకులు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి అయినా వెలిచాల రాజేందర్ రావు జన్మదినం పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో గల కరీముల్లా షా దర్గా లో వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్తులో ప్రజా సేవ చేయాలనీ ఇంకా అత్యున్నత పదవులు పొందాలని మాజీ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. శుకురోద్దీన్ ఆధ్వర్యంలో (దువా) ప్రార్థన చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్ మరియు చాంద్ పాషా, మాజీ సర్పంచులు కాడే శంకర్, అబ్దుల్ కదీర్, ఫరూక్, మన్సూర్ తావక్కాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు

**ఖానాపూరం, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని మండల కేంద్రం లో బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభంగా జరిగాయి ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ సిఏచ్ రఘుపతి పాల్గొని ఏసు ప్రభు పుట్టినరోజు సందర్బంగా అందరికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చిపాస్టర్ వై.మిల్టన్ ముడుసు స్వామి.అనిల్ మర్రి.హృదయ్ బోగ.వీరస్వామి భుక్య.స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్పి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ నాలెడ్జ్ పార్క్ వద్ద నిరసన

● అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప్పల్ క్రాస్ రోడ్ నాలెడ్జ్ పార్క్ వద్ద జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ అధ్యక్షతన పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమనించినందుకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితా రెడ్డి,విశిష్ట అతిథిగా జిల్లా ఇన్చార్జ్ గౌడ సుదర్శన్, హాజరైన ముఖ్య అతిథిశీలం అనిత రెడ్డి మాట్లాడుతు అంబేద్కర్ గొప్పదనాన్ని రాజ్యాంగ విశిష్టతను వివరించారు ప్రపంచ మేధావి అంబేద్కర్ ను పార్లమెంట్ లో అవమానించినందుకు అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు,గౌడ సుదర్శన్ మాట్లాడుతు భారత రాజ్యాంగం వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతృత్వంతో బ్రతుకుతున్నామని అన్నారు,ఆయనను అలాంటి గొప్ప రాజ్యాంగంన్ని అందించిన బాబాసాహెబ్ ను అమిత్ షా నిండు పార్లమెంట్ లో అవమానించడం దుర్మార్గమని అన్నారు, జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్ మాట్లాడుతు అంబేద్కర్ లేకుంటే మేము లేము అని చెప్పుకుంటు కేంద్ర హెూం మంత్రి పదవిలో ఉండి అంబేద్కర్ ని అవమానించడం దుర్మార్గమని అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఇలాంటి నిరసనలు ఇంకా పెద్దఎత్తున చేపడతామని అన్నారు,ఈకార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క దయానంద్, కోశాధికారి కే రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిరి జ్ఞానేశ్వర్, ఈసీ నెంబర్ ఎస్కే వల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కొండ అప్పారావు, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల శివ కృష్ణ, ఉపాధ్యక్షులు మందారం బాబు, ప్రధాన కార్యదర్శి మిందాల నర్సింగ్ రావు, మల్కాజ్గిరి అసెంబ్లీ అధ్యక్షులు ఎయిర్ కుల గౌతమ్, ఉపాధ్యక్షులు వర్ధన్,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ మహమ్మద్ లంబ్రా, కూకట్పల్లి అసెంబ్లీ అధ్యక్షులు శ్రీరామ్,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాలేపోగు విజయ్ రాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గ్యార గోవర్ధన్, సెక్రటరీ హనుమంతు, జవహర్ నగర్ మున్సిపల కార్పొరేషన్ అధ్యక్షులు యాక సామి,మహిళా నాయకురాలు సుప్రియ రెడ్డి,బిఎస్పి నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేసారు.

# యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎలుక భగవాన్ యాదవ్





**వెల్గటూర్, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ నియామక ఉత్తర్వులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కార్యవర్గ సభ్యుడిగా తీసుకున్నందుకు సంఘం తీసుకున్న నిర్ణయాలు సంఘ అభివృద్ధికి మరియు యాదవుల అభివృద్ధికి ఐక్యతకు పాటుపడతానని ఆయన అన్నారు. గత 25 ఏళ్లుగా యాదవుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన సేవలను గుర్తించి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ కు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి, ముఖేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశాడు. కాగా భగవాన్ యాదవ్ నియామకం పట్ల అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వెల్గటూర్ మండల నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, మాచర్ల రాజేందర్ యాదవ్, నక్క లక్ష్మణ్ యాదవ్, గెల్లు చంద్రశేఖర్ యాదవ్, రాపాక మహేందర్ యాదవ్, మ్యాకల సంతోష్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి హరిశంకర్‌ల పుట్టిన రోజు వేడుకలు..





**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 29వ డివిజన్ పాతబజార్ శివాలయంలో నగర బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మరియు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి హరిశంకర్ ల పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట శివాలయంలో దంపతులు ఇద్దరు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసి వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తర్వాత డివిజన్ ప్రెసిడెంట్ జెల్లోజి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కేకును చల్ల స్వరూపా రాణి హరి శంకర్ లు కేకు కట్ చేసి అందరికీ సీట్స్ మరియు కేక్ పంపిణీ చేశారు. భారీగా హాజరు అయినా బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29డివిజన్ ప్రెసిడెంట్ జైల్లోజి శ్రీనివాస్ కర్ర సూర్య శేఖర్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ నయీం, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, జావేద్, సందీప్, ముక్క శశిధర్, సాయికిరణ్ ఠాకూర్, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం

● మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..



**బెజ్జంకి, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ క్రీస్తుసంఘం లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరుపాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శమని మానకొండూర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ క్రీస్తుసంఘంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ విద్వేషాన్ని వీడి వివేకంతో జీవించాలనేదే క్రీస్తు బోధనా సారాంశమని పేర్కొన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు.సర్వమత సమానత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించింది.. క్రిస్మస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్ కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, మాజీ సర్పంచ్ ముక్కీస తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మరాజు రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముక్కీస తిరుపతిరెడ్డి, లింగాల అర్జున్, తాడిచెట్టి రవి, పల్లె బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కీస తిరుపతిరెడ్డి,ముక్కీస శ్రీనివాస్ రెడ్డి పాస్టర్ అబ్రహం,లక్ష్మీపూర్ క్రీస్తు సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్, పల్లె ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కట్రావ్ పేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

● క్రిస్టియన్స్ సోదరీ సోదరులకు శుభాకాంక్షలు

● కేక్ కట్ చేసిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలము మొక్కట్రావ్ పేట్ లోని సియోన్ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ సర్గు స్వామి దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొనీ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదీమణులకు ఆదివారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువు యొక్క కృప తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద అదేవిధంగా ముఖ్యమంత్రి గారి మీద ఉండే విధంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మురళి గౌడ్, మాజీ ఎం.పీ.టీ.సీ రంగు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్, మండల బీ.సీసె.ల్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, మొక్కట్రావ్ పేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుస లక్ష్మను, కొప్పుల ప్రభాకర్, బేతపు లక్ష్మణ్, కొప్పుల సురేష్, భైరం రెడ్డి, రాజయ్య, శ్రవణ్ రెడ్డి, రాకేష్, పోచయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గుమ్ముల వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, నాయకులు మెరుగు నరేష్ గెల్లు శ్రీనివాస్,వినేంకా శ్రీనివాస్ సంతోష్ మల్లేష్ రవి జితేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక...





**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్.01 అధివారం రోజున హ్యాండ్బాల్ అసోసియేషన్ తెలంగాణ ఆద్వర్యం లో హైదరాబాద్ Lb స్టేడియంలో జరిగిన సెలెక్షన్ ట్రయాల్స్ సీనియర్ పురుషులలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు 1). జెట్టిపెల్లి అశోక్ రామడుగు, 2) జైనపురం వంశి గుల్లకోట ,లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వడ్లూరి రాజేందర్, జిట్టబోయిన శ్రీను, తెలిపారు.. వీరు ఈ నెల 26 నుండీ 29వ తేదీ వరకు కేరళ రాష్ట్రం లో జరిగే 53వ జాతీయస్థాయి సినియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు, చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి ముదిరాజ్,ట్రెజరర్ కలిగేటి శ్రీనివాస్, ఒలంపిక్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ యూనిస్ పాషా, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ పిడి లు సంపత్ రావు, కొమురొజు కృష్ణ, బాబు శ్రీనివాస్, అనూప్ రెడ్డి, శ్రీనివాస్ , రాజకుమార్, మహేష్, లింగా రావు,హ్యాండ్ బాల్ క్రీడాకారులు అభినందించారు.

# "ఉత్తమ వైద్యుడికి సన్మానం"...



**కరీంనగర్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తమ వైద్యుడిగా ఫ్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు అందుకున్నారు ప్రముఖ డాక్టర్ ప్రదీప్ కుమార్ కరీంనగర్ చెందిన పలు డివిజన్ల కార్పొరేటర్లు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రముఖ వైద్యశాలలో అందించే ఆపరేషన్లను అతి తక్కువ చార్జ్ చేస్తూ అత్యున్నతమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ప్రముఖ లాప్రోస్కోప్ సర్జన్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ ను ఫ్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ట్ దేవవర్మ చేతుల మీదుగా అందుకోవడం గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ అతీఫ్ (అతిన) 47వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ షర్ఫుద్దీన్ ఉదిన్ 32వ డివిజన్ సయ్యద్ బర్కత్ అలీ మరియు చిట్టమల్ల ప్రశాంత్ కుమార్ శ్రీసాయి లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు నాయకులు ఎంఏ. ఖలీద్, సయ్యద్ సమీర్ ఉద్దీన్ ఉమేజార్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**• క్రిస్మస్ సంబరాలలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఆది రఘు**



**టేకుమట్ల, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యు న్యూస్):** ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా టేకుమట్ల చర్చిలో క్రైస్తవుల కుటుంబ సభ్యులతో అందరితో కలిసి సంబరాల్లో పాల్గొన్న ఆది రఘు ఈ సందర్భంగా ఆది రఘు మాట్లాడుతూ క్రైస్తవ కుటుంబాలకు ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది,ఈ పవిత్రమైన రోజు క్రైస్తవ కుటుంబ సభ్యులకు ఆధ్యాత్మిక శాంతి కలగాలని అని కోరుకోవడం జరిగింది, ప్రభువు ఆశీస్సులు క్రైస్తవ కుటుంబీకులకు ఎల్లవేళలా ఉంటాయని తెలపడం జరిగింది ఈ సంబరాలలో టేకుమట్ల స్థానిక చర్చి ఫాదర్, మందల రాజేందర్ రెడ్డి, నిమ్మల స్వామి, మాట్ల తిరుపతి మాట్ల మహేష్, మాట్ల శ్రీనివాస్ క్రైస్తవ కుటుంబీకులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు..

**• బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్**



**చిట్యాల, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజ్పేయి గారిని ఆదర్శంగా తీసుకోవాలని చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 100వ జయంతి సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గుర్తింపు పొందినటువంటి మహా నాయకులలో ఒక రైన వాజ్పేయి గారిని యువత మొత్తం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన జీవితం దేశానికి అంకితం అని ఒక మచ్చ లేని రాజకీయ నాయకునిగా గుర్తింపు పొందాడని ఎన్నో విభిన్నమైన పదవుల్లో పనిచేసి రాజకీయానికి ఆదర్శంగా నిలిచారని ఆయన రాజనీతికి దేశ మొత్తం ముక్కుడైనారని మూడుసార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత దక్కించ్చుకున్నారని కేవలం ఒక్క సీటుతో ప్రధానమంత్రి పదవిని వదులుకున్న నిజాయితీపరుడని ఈరోజు భారతీయ జనతా పార్టీ మూడుసార్లు అధికారంలోకి వచ్చిందంటే అది కేవలం అటల్ బిహారీ వాజ్పేయి గారి చేసినటువంటి కృషి వల్లనే ఈరోజు భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించిందని కావున ప్రతి ఒక్కరు కూడా వాజ్పాయ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బిజెపి సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు గజనాల రవీందర్ శ్రీహరి మైదం శ్రీకాంత్ అనుపమ మహేష్ రావుల రాకేష్ కెమ్సరపు ప్రభాకర్ చెన్న వేణి సంపత్ గొపగాని రాజు మాదారపు రాజు మోతే కుమారస్వామి చింతల రాజేందర్ బుర్రి తిరుపతి రాయిని శ్రీనివాస్ గుండ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికైన జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యు న్యూస్):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు సిఎం కప్ పోటీలలో పలు విభాగాలలో రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యారు.ఫుట్ బాల్ విభాగం లో 8 వ తరగతి విద్యార్థినులు మణిదీపిక, మైత్రి , కీర్తన ,శరణ్య , హిమబిందు, జాగృతి,హంసిని లు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.అదే విధంగా బాడ్మింటన్ పోటీల్లోఅద్నాన్ రహీం ,శ్రీనిధి ఉత్తమ ప్రతిభకనబరిచిహన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాడ్మింటన్ పోటీలకు ఎంపిక అయ్యారు. బాస్కెట్ బాల్ విభాగం లో9 వ తరగతి విద్యార్థిని సంజన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. కిక్ బాక్సింగ్ విభాగం లో మహేందర్,జయ్యన్, వేదంత్, సఫ్వన్ అలి, రిశ్వంత్, వినీత ,హర్షిణి లు GMC బాలయోగి స్పోర్ట్స్ కంప్లెక్స్ గచ్చిబౌలి లో జరిగే రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్స్ బీయ్యాల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు,మౌనిక రావు అజిత,రజిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్‌పై నుండి పడి యువకుడికి గాయాలు

**• ఆసుపత్రి పంపించిన ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాపెగడపెల్లి మండల కేంద్రంలో బైక్ మీద వెళ్తున్న యువకుడు ప్రమాదవశాత్తూ కింద పడి గాయాలు కావడంతో అటుగా వెళుతున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి గాయలపలైన వారి వివరాలు అడిగి తెలుసుకొని దగ్గరుండి హాస్పిటల్ పంపించారు అనంతరం ఆసుపత్రి వైద్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# చుక్కా ముక్క లేకుంటే పాత్రికేయులు స్పందించరా..?

**• ఆగ్రహం వ్యక్తం చేసిన రాముల్ నాయక్**



**కాసిపేట ప్రతినిధి, డిసెంబర్ 25( పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా, కాసి పేటమండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంగేట్ ముందు 24వ తేదీ ఉదయం 9 గంటల నుండి 25వ తేదీ ఉదయం 9 గంటల వరకు కార్మికుల సమస్యలపై శాంతియుత దీక్ష చేపడతామని రెండు రోజుల ముందుగానే కాసిపేట మండల పాత్రికేయులకు విషయాన్ని విన్నవించడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడే కాకుండా బెల్లంపల్లి డివిజన్ చెందిన జర్నలిస్టులకు కూడా తెలియపరచిన వారు కూడా స్పందించలేదని అన్నారు. మండలానికి చెందిన సిటీ కేబుల్ నజీర్,మరో పాత్రికేయుడు రవిరాజు, రాజేశం, పి సీ డబ్ల్యూ న్యూస్ తెలంగాణ కోఆర్డినేటర్ మనోహర స్వామి మాత్రమే హాజరయ్యారు. అధికార పార్టీ అయినప్పటికీ సిమెంట్ కర్మాగారం అధికారులకు భయపడి పాత్రికేయులు రాకపోవడం విడ్డూరమనిఅన్నారు. పాత్రికేయులు అంటే ప్రతి సమస్యనువెలుగులోకి తీసుకురావాలని అలా రాసినప్పుడే విలువలు పెరుగుతాయని అన్నారు. అంతేకానీ అవసరం ఉన్నప్పుడే అవకాశాన్ని బట్టి రావటం కాదని ఇంత పెద్ద మొత్తంలో కార్యక్రమాన్ని చేపట్టేందుకు పోలీసు అధికారుల అనుమతులు కూడా తీసుకోవడం జరిగి బిర్లా గ్రూపు నుండి అదానీ చేతిలోనికి వెళితే కార్మికులకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నందున కార్మికుల మద్దతుతో దీక్షను కొనసాగించడం జరిగిందని అన్నారు.

# ఏపూరి మృతి పట్ల అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేల సంతాపం...







**ఇల్లందు, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూన్యూస్):** తెలంగాణ రాష్ట్ర సిపిఐ ఇల్లందు నియోజకవర్గ నేత ఏపూరి బ్రహ్మం అకాల మృతి పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇల్లందు నియోజక వర్గం ంలో సింగరేణి కార్మికుడిగా పనిచేస్తూ ఏఐటియుసి విధానాన్ని నమ్మి సింగరేణి కార్మికులు పడుతున్న బాధలను అర్థం చేసుకొని కార్మిక పోరాటం చేసి అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఐ ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నిక కాబడి అనంతరం నియోజకవర్గం లోని బయ్యారంలో ఉన్న ఇనుప ఖనిజ దోపిడీని, గార్ల బైరటీస్ గనుల దోపిడీలను వ్యతిరేకిస్తూ, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తున్న ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధిని నిరంతరం కాంక్షించిన నేతను కోల్పోయామంటూ కోరం కనకయ్య తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు, ఆ పార్టీ శ్రేణులకు ప్రగాఢ సానుభూతిని సంతాపని వ్యక్తం చేశారు. **మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సంతాపం...** సింగరేణి కార్మికుల అవస్థలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెసిఆర్ దృష్టికి తెచ్చి వారి బాధలను నివారించటంలో ఏపూరి బ్రహ్మం కీలకపాత్ర వహించారని అలాంటి వ్యక్తి లేకపోవడం సింగరేణి కార్మిక లోకానికి తీరని లోటని, ఉన్నంతకాలం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించిన నేత లేకపోవడం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**• పాల్గొన్న ఎమ్మెల్యే**



**బయ్యారం, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్గుతండా గ్రామపంచాయతీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ఏసు క్రీస్తు జన్మదినం ఘనంగా నిర్వహించారు. బయ్యారం కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆదరించి, ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాల్గొని గ్రామ ప్రజలకు సువార్తను చేరువ చేసే లక్ష్యంతో సంతోషకరమైన వాతావరణం లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ వేడుకలలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్, సూరం సుధాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,వెంకటపతి,చంద్రా రెడ్డి,మండా నాగరాజు,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దశమ కోటి తలంబ్రాల జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్న నాయిని నీలిమ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి దశమకోటి తలంబ్రాల జ్ఞాన యజ్ఞంలో భాగంగా బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, శ్రీ భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో జాగృతి కాలనీ, నయీం నగర్ కాలనీలలో నిర్వహించిన "దివ్య కల్యాణ తలంబ్రాల ఉత్సవాల" కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక రామ భక్తులతో కలసి వడ్లను ఊరేగింపుగా రామనామ స్మరణతో తీసుకుని వెళ్లారు. శ్రీరామ నవమి నాటికి ఆ భద్రాద్రి రాముడి కల్యాణం కొరకు పవిత్ర వడ్లను చేతి ఒలుపుతో చేసి స్వామివారికి సమర్పించే ఈ కార్యక్రమం నయీంనగర్ లో ఎంతో అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు నల్ల సత్యనారాయణ, మాధవరెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్, వాణి, రామ, విజయ, లలిత,అరుణ,భద్రకాళి సేవ సమితి సభ్యురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి



**టేకుమట్ల, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మారం శ్రీనివాస్, రజిత, కూతురు శ్రీజ, సాయి వెడ్స్ హరిప్రసాద్, ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వదలను ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, గారు కాంగ్రెస్ నాయకులు ఏనుగు లచ్చిరెడ్డి, చింతలపల్లి స్వామి రావు, జంగాపల్లి సారయ్య, యూత్ నాయకులు పోనామనేని ప్రవీణ్ రావు మొండి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# కుంజ కౌశిక్ కుటుంబానికి తన వంతు తోడ్పాటును అందించిన పర్షిక రాజు



**బయ్యారం,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల మామిడి గుండాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మేడికుంట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కుంజ అశోక్ కుమారుడు కుంజ కౌశిక్ మరణాన్ని తెలుసుకొని బయ్యారం మండల కాచనపల్లి యువకుడు, కాంగ్రెస్ నాయకులు పర్షిక రాజు కుంజ కౌశిక్ కుటుంబాన్ని ఓదార్చి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని తన వంతు ఆర్థిక సాయం అందజేశారు.

# పిల్లా పాపలతో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు నిరసన

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూన్యూస్ ):** జగిత్యాల జిల్లా కేంద్రంలోసమగ్రశిక్షాఅభియాన్ఉద్యోగులు బుధవారం పిల్లాపాపలతో కలిసినిరసన దీక్షలో కూర్చున్నారు. తమ ఉద్యోగాలనురెగ్యులరైజేషన్ చేయాలని వారుడిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులవిషయంలో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాకవిస్మరించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# విశ్వ మానవాళికి మార్గదర్శకం ఏసు బోధనలు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలోని చాల్సీ డౌనీ చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చర్చ్ లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. **కె.ఆర్ దిలీప్ రాజ్ బ్లాంకెట్స్ పంపిణీ ...** యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల సంఘస్తులకు దుప్పట్లను పంపిణీ చేసే కార్యక్రమానికి వర్ధన్నపేట టౌన్ చాల్సీ డౌనీ చర్చ్ లో ప్రారంభించి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు. శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు. కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ





జీవితంలో ఆనందాలు నిండాలని, శాంతి, సౌభాగ్యాలు కలగాలని



కోరుకుంటున్నారు. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందన్నారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుధీర్, రవీందర్, కొండేటి అనిత, వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రకాష్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్, సిల్వేరు శ్రీధర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందు సిపిఐ జిల్లా నేత 'ఏపూరి'కి కన్నీటి వీడ్కోలు..

- ఘన నివాళులర్పించిన కూనంనేని..
- 'బయ్యారం ఉక్కు'..'తెలంగాణ హక్కు' అని నినాదించిన నాయకుడు ఇక లేరు...
- అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా, రాష్ట్ర, మండలాల నాయకులు..

**మహబూబాబాద్/ఇల్లందు/గార్ల బయ్యారం, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ ప్రతినిధి న్యూస్)** :సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంఘం రాష్ట్ర నాయకులు, ఇల్లందు నియోజకవర్గ సిపిఐ నేత ఏపూరి బ్రహ్మం (68) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం అయన స్వగృహం ఇల్లందులో మృతిచెందారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ సారధి రెడ్డి, గార్ల , బయ్యారం మండలాల కార్యదర్శులు సారిక శ్రీను , కట్టెబోయిన శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ తదితరులు ఇల్లందుకు చేరుకున్నారు. పార్టీ కార్యకర్తల సందర్శనార్థం నియోజకవర్గ కార్యాలయం ఏపూరి పార్థివదేహాన్ని 'విఠల్ రావు భవన్'లో ఉంచారు. మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా,కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన కాలంలో ఇల్లందు నియోజక వర్గం ఖమ్మం జిల్లాలో ఉండేదని, సింగరేణి కార్మికులుగా పనిచేస్తూ ఏఐటీయూసీ విధానాలు నచ్చి కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకొని అంచలంచలుగా ఎదుగుతూ ఇల్లందు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శిగా అనేక మంది మన్ననలు పొందుతూ కార్మిక, కర్షకుల కష్టనష్టాలలో భాగస్వామ్యం అవుతూ అనేక పోరాటాలు నిర్వహించారని, ప్రత్యేకంగా బయ్యారం ఉక్కును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తన కొడుకు హయాంలో రక్షణ స్టీల్ పేరిట బయ్యారం ఇనుప ఖనిజాన్ని తరలించడానికి వ్యతిరేకించి ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యాప్తంగా తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి ఖనిజ దోపిడీని అరికటడంలో కీలక పాత్ర పోషించాడని, అలాగే గార్ల బైరటిస్ ఖనిజ అక్రమ రవాణాను అరికట్టడంలో కీలక పాత్ర వహించాడని, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఆంధ్ర రాష్ట్రానికి అనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్వరాష్ట్రం కోసం ఆ సమయంలో లేని భావజాలాన్ని పెంచి ప్రజలను చైతన్యవంతం చేయడంలో క్రియాశీలక పాత్ర ఏపూరికి ఉందని, తదనంతరం



రాష్ట్ర సాధన, ఏర్పాటు అనంతరం దుమ్ముగూడెం (పోలవరం) టైల్ పౌండ్ ద్వారా ఇల్లందు నియోజక వర్గం ద్వారా మార్పులు చెందిన (మహబూబాబాద్ జిల్లా గార్ల, బయ్యారం మండలాలకు) జిల్లాల పున్నర వ్యవస్థీకరణలో భాగంగా మిగిలిన మండలాలకు సాగు, త్రాగునీరు అందించడం లో అప్పుడున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం బయ్యారంలో కాకతీయుల కాలం నాటి బయ్యారం చెరువును బ్యాలెన్స్ రిజర్వాయర్ చేయడం వల్ల బయ్యారంతో పాటు మహబూబాబాద్ ,గార్ల, కొరవి, డోర్నకల్, కామేపల్లి, కారేపల్లి, ఖమ్మం, ఎర్రుపాలెం బోనకల్ మండలాలకు సాగునీరు, త్రాగునీరు అందుతుందని అనేక ఉద్యమాలు ఏపూరి చేశారని తెలిపారు. వివిధ బూర్జువా పార్టీలతో కేంద్ర ,రాష్ట్ర కమిటీల ఒప్పందం ప్రకారం పొత్తులు పెట్టుకున్న ఆయా ప్రభుత్వాల ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఏది కావాలో ఆ అంశంపై నిరంతరం పోరాటం చేసే వారిని తెలిపారు. అలాంటి నాయకున్ని కోలిపోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజలతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని మహబూబాబాద్ జిల్లాకు తీరని లోటు అని గార్ల, బయ్యారం సిపిఐ నేతలు సారిక శ్రీను కట్టేబోయిన శ్రీనివాస్ లు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# రాముల్ నాయక్ కార్మికుల కొరకు చేపట్టిన 24 గంటల శాంతియుత దీక్ష విజయవంతం



- ఇది కార్మికుల విజయం
- కాలనీ ఆడపడుచులు మంగళ హారతి తో వచ్చి నిమ్మరసం అందించి దీక్షను విరమింప చేశారు

**కాసిపేట మండల ప్రతినిధి, డిసెంబర్ 25(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఏర్పాటు చేసేందుకు 1979లో సివిల్ పనులను చేపట్టి1982లో ఉత్పత్తిని ప్రారంభించారు. కర్మాగారంలో కార్మిక నాయకులుగా చలామణి అయిన దొరల పాలనలో కార్మికులకు కొన్ని పనులను అమలు చేశారు. కార్మిక నాయకుడిగా మందమర్రి కి చెందిన కె.వి కిషన్ రావు మినహా ఎవరికి కూడా కార్మిక చట్టాలు తెలియవని అన్నారు. మాజీ ఎమ్మెల్సీఎస్ రాముల్ నాయక్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికుల నాయకుడిగా ఎన్నిక కావడం కార్మికులకు రావాల్సిన హక్కులను యాజమాన్యంతో పోరాడి ఇప్పించిన చరిత్ర ఆయనకే దక్కింది. మరోసారి ఎన్నికల్లో పోటీ



చేయగా చుక్కముక్కకు అలవాటు పడ్డ కార్మికులు మాత్రం వారికి పట్టం కట్టారు. ఇప్పుడు అన్ని విధాలుగా నష్టపోయామని బాధపడితే ఏం లాభం అని అంటున్నారు మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కార్మిక నాయకుడు ఎస్ రాముల నాయక్ కార్మికులకు అండగా నిలుస్తూ వారికి న్యాయం జరిగే దిశగా మరోసారి కర్మాగారం చేరుకున్నారు. ఈ దీక్షకు కారణం 44 సంవత్సరాల చరిత్ర కలిగిన ఓరియంట్ సిమెంట్ కర్మాగారాన్ని సీకే బిర్లా గ్రూప్ ఇప్పుడు అదానికి అమ్మివేసిన అనంతరం కార్మికుల్లో ఆందోళన మొదలైంది అని పేర్కొన్నారు. తన కార్మికులకు అన్యాయం జరగవద్దని పోలీసు ఉన్నతాధికారుల నుండి అనుమతి పొంది శాంతియుత దీక్ష కొరకు కార్మికులకు న్యాయం జరిగే దిశగా 24వ తేదీ ఉదయం 9 గంటల నుండి కర్మాగారం ప్రధాన రహదారి పక్కన ఒక్కరోజు దీక్ష కొనసాగించారు. అధికారులకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి అలజడిలేకుండా శాంతియుతంగా దీక్షను కొనసాగించారు. 25వ తేదీ ఉదయం 9 గంటలకు కాలనీ నుండి కొందరు ఆడపడుచులు వచ్చి మంగళ హారతి తో స్వాగతం పలికినిమ్మరసాన్ని వారికి అందించి దీక్షను విరమింప చేశారు. అనంతరం రాముల్ నాయక్ కార్మికులు మద్దతు తెలిపిన సంఘాల వారితో కలిసి ప్రధాన ద్వారం వరకు వెళ్లి పర్సనల్ జిఎం చేతికి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్మికులందరూ రాత్రి సమయంలో వారి వెంటే ఉండి కంటికి రెప్పలా కాపాడుకున్నారు. వీరితో పాటే కర్మాగారం సెక్యూరిటీ,పోలీస్ బృందం వారు వెంటే ఉన్నారు. శాంతియుత పోరాటం చేసిన ఇది కర్మాగారంలోని కార్మికుల కొరకు మాత్రమే అని ఇది కార్మికుల విజయంగా అభివర్ణించారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలో గోవిందుపల్లె లోని యేసురక్తము గార్డెన్స్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవులకుశుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ , వార్డు కౌన్సిలర్ కొలగానిప్రేమలతసత్యం,కౌన్సిలర్ బొడ్ల జగదీష్ , నాయకులు భిక్షపతిపట్టణనాయకులూ,యూత్ నాయకులు, చర్చి పాస్టర్ బడుగు లాజరస్, ఫ్రాన్సిస్, స్వీటీపాల్ తదితరులు ఈ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల,డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాల పట్టణంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం లో ధ్యాన మందిరం నిర్మాణానికి టీటీడీ 10 లక్షల నిధులతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్., వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాల్గొన్న బాలే శంకర్, ఆనందరావు ప్రవీణ్ రావు రాజేష్ ,నక్క గంగాధర్ క్రాంతి బిక్షపతి బలుసు సాయికుమార్ ఆలయకమిటీసభ్యులునాగభూషణం, శంకర్రావు , అమర్, కొత్తపల్లి శ్రీనివాస్, గుంటి జగదీశ్వర్ కూతురి లక్ష్మీ నరసింహారావు అధ్యక్షులు ఉటూరి భాస్కర్ గణేష్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి



**వెల్గటూర్, డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల్ రాజారాం పల్లి గ్రామం మృతుడు గన్నేరువరం చంద్రయ్య రామయ్య, 35 సంవత్సరాలు, కులం రజక చెందినవాడు అతనిపై 2015 సంవత్సరంలో సిరిమల్ల లీలావతి అనునామే కేసు పెట్టగా అట్టి కేసు ఇప్పుడు ట్రయల్ నడుస్తున్నది అట్టి కేసులో మృతునికి శిక్ష పడుతుందని భయపడుతూ తన హార్వెస్టర్ సరిగానడవకపోవడంతో రెండు లక్షల రూ.లు నష్టంవచ్చినది మూడు లక్షల రూపాయలు బయట అప్పులు చేసినాడు అట్టి అప్పులు తీర్చుడం కష్టంగా మారి తనకు శిక్ష పడుతుందని భయపడి తేదీ 19- 12-2024 రోజున ఏదో గడ్డి మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినాడు. ఈరోజు అనగా తేదీ 25-12-2024 న ఉదయం 5: 42 నిమిషాలకు ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినాడు అని మృతుని భార్య గన్నేరువరం లత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై ఉమాసాగర్ దర్యాప్తు ప్రారంభించారు.

## జాతరలో తప్పిపోయిన బాబును కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్ఐ.సతీష్

**జగిత్యాల డిసెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాగొల్లపల్లి మండలం మల్లన్నపేటలో జరుగుతున్న దొంగమల్లన్న జాతరలోబుధవారం భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో తప్పిపోయినజగిత్యాల కు చెందిన 5 సంవత్సరాల బాబు గుర్రం సాయికృతిక్ తల్లిదండ్రులకు గొల్లపల్లి పోలీసులు అప్పగించారు. ఈసందర్భంగాబాబుతల్లిదండ్రులు గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్,హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, కానిస్టేబుల్స్ వేణు, తిరుపతి,పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.





# చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

- రామప్ప నుంచి పాఖలకు గోదావరి జలాలు
- వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల పెల్లి రవీందర్ రావు, ఐబీ డిఈ యస్వంత్







**నర్సంపేట, డిసెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలం కీర్యతండా చివర్ డబ్బా వాగు దగ్గర గోదావరి జలాలకు పసుపు కుంకుమ పూలతో స్వాగతం పలికిన నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో పాకాల చెరువులోకి రామప్ప చెరువులోని మోటార్లను ఉదయం స్విచ్ ఆన్ చేయగ సాయంత్రం పాకాలలోకి గోదావరి జలాలు అందటం జరిగింది పంప్ హౌస్ వద్ద నీటిలో పూలు చల్లి పాలకాయ కొట్టి గోదావరి నీటిని స్వాగతం పలకడం జరిగింది. రవీందర్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేదొంతి మాధవ రెడ్డి కృషి మేరకు పాకాల రైతంగానికి యాసంగి సాగులో అంతరాయం లేకుండా నీటిని అందించడం కొరకు ముందుగానే పంపులను స్విచ్ ఆన్ చేయటం జరిగిందని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ములుగు ఐబీ డిఈ యశ్వంత్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, దబ్బిరిపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి కీర్య తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి దేవన్న ఎస్సి సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకుస మునిదర్ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంథాల దహనం



**మంథని,డిసెంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):**మంథని ప్రధాన చౌరస్తాలో ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మనస్మూర్తి దహన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి మనుస్మృతి గ్రంధాలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25వ తేదీన అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సరిగ్గా ఇదే రోజున మనస్మూర్తిని దహనం చేశారని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లో చీలిక తీసుకువచ్చి మతవిద్వేషాలు చిలరేగి మత పునాదుల మీద మళ్లీ రాజ్యం ఏలాలని చూస్తుందని అందులో భాగంగానే మొన్న జరిగిన పార్లమెంట్ సభలో అమిత్ షా అంబేద్కర్ గారి గురించి అవహేళనగా మాట్లాడడం జరిగిందని బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం సభండవర్ణాల కు లౌకిక గణతంత్ర సార్వభౌమ సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని రాస్తే రాజ్యాంగ బద్ధంగా ఎన్నికై అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని అందులో భాగంగానే ఇటువంటి చర్యలకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని అంటరానితనాన్ని రూపుమాపండి బ్రాహ్మణీయ సంస్కృతిని పాతిపెట్టండి అని ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈరోజును మనస్మూర్తి దహన దినంగా పాటిస్తూ గ్రంథాలను దహనం చేయడం జరిగిందని తెలిపారు కులం మతం కాదు పేద ప్రజలకు కూడు గూడు గుడ్డా కావాలని ఆ దిశగా ప్రభుత్వాలు పాలన వ్యవస్థ ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, SFI జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్టెడ్ , బూడిద తిరుపతి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోర్రంకలసురేష్ ప్రజా సంఘాల నాయకులు మహేందర్, కడారి సతీష్, సామాజికవేత్త ఇరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు

- గీసుగొండ మండల కేంద్రంలో అటల్ బీహార్ వాజ్ పాయ్‌కి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు
- బిజేపీ పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్









**గీసుగొండ, డిసెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు భారతరత్న మాజీ భారత ప్రధాని మాన్య శ్రీ స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ కి శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసి హాజరైన గ్రామ ప్రజలకు మహిళలకు,యువతకు చిన్నారులకు, పండ్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ భారత దేశ జాతీయ రాజకీయాలలో అగ్రగన్యుడు బిజెపి పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ ఏకాత్మత మానవతా వాదాన్ని ప్రవచించిన మహోన్నత వ్యక్తి భారత ప్రధానిగా దేశ ప్రజలు ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టి పేదవారికి ఉచిత రేషన్ బియ్యం అందజేసే అంత్యోదయ కార్డులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి కార్యక్రమాలు చేపట్టి దేశాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల ఆరోగ్యం కొరకు ఆయుష్మాన్ భారత్ రైతుల కొరకు ప్రధానమంత్రి కిసాన్ సామ్మన్ నిధి మహిళలకు వంటగ్యాస్ కొరకు ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వంటి కార్యక్రమాలు చేపట్టి భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసి తెలంగాణలో కూడా రామరాజ్యాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్ వాజ్ పాయ్ బిజెపి జిల్లా కార్యదర్శి కూతురు రాజు జిల్లా అధికార ప్రతినిధి చల్ల సాంబరాజు యుమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తల ప్రవీణ్ చౌదరి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బూర్గుల యుగంధర్ మండల నాయకులు గడ్డమీద బాలరాజు ఉట్ల రసూదా రెడ్డి ఆకుల వెంకన్న చిలువేరి యాదగిరి డోలె సామి కత్తి రమేష్ కత్తి వెంకటేశ్వర్లు కందికొండ ప్రదీప్ కందికొండ రాజు చాపర్తి నవీన్ ముల్క సత్యనారాయణ పాకనాథ్ శ్రీకాంత్ కోట అనిల్ కందారి మురళి మేడిశెట్టి రాము రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్యనారాయణ పూజ

- నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యం కోసం సత్యనారాయణ వ్రతం చేయటం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 25(పిసిడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు, పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులుసత్యనారాయణ వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. వేదపారాయణం, ప్రత్యేక పూజలు, మరియు స్వామి ఆశీర్వాదాల కోసం ప్రజలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు వేడుకల్లో పాల్గొన్నారు.నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం, అందరూ శాంతి, సంతోషాలు, మరియు సంపదతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి ప్రసంగిస్తూప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మరియు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని చెప్పారు. ఈ వ్రతం వల్ల నియోజకవర్గంలో మంచి ఫలితాలు వస్తాయని, అందరికీ శ్రేయస్సు కలుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సు ప్రజలందరికీ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండే జీవితం కోరుకోవడం తమ లక్ష్యమని అన్నారు. సమాజం పట్ల సేవాభావం: ఈ కార్యక్రమం ప్రజల అవసరాలను గుర్తు చేసుకోవడానికి మరియు వారి శ్రేయస్సు కోసం కృషి చేయడానికి ఒక సందేశమని చెప్పారు. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం: సత్యనారాయణ వ్రతం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా, సమాజానికి ఒకతాత్కాలిక శాంతి మరియు ఐక్యత కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పూజారులు, మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆధ్యాత్మిక చర్యలను ప్రశంసిస్తూ, ఇది నియోజకవర్గ అభివృద్ధికి మరియు సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ వ్రతం నిర్వహణ ద్వారా ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే దంపతులు తమ వంతు సేవ చేస్తుండటాన్ని ప్రజలు అభినందించారు. కార్యక్రమం ఘనంగాముగిసి, పూజ అనంతరం ప్రసాద వితరణ చేయబడింది..

# ప్రేమ సహనం శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు

- ప్రపంచం శాంతిమయం కావాలి
- క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి దిక్సూచి
- యేసు అనుగ్రహం అందరిపై ఉండాలి
- క్రిస్మస్ వేడుకల్లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు





**మంథని, డిసెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం క్రిస్టమస్ పండుగ సందర్భంగా బుధవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలనీ గల సీయోను చర్చిలో క్రిస్మస్ వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు క్రైస్తవ మత పెద్దలు, సంఘ పెద్దలతో కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును క్రైస్తవ పెద్దలు, సంఘ పెద్దలు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. సీయోను చర్చి పునర్నిర్మాణం కోసం రూ. 35 లక్షలు మంజూరు చేయాలని సంఘ పెద్దలు కోరగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని ఆయన అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబంధంచిన విద్యను క్రిస్టోలోజి అని పిలుస్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొలమానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించక ముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని ఆయన వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించినటువంటి సన్మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని అయనా తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగుణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు. క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయం. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ కాచే శశిభూషణ్, గుండా పాపారావు, మంథని సత్యం, దైవజనుల శ్రీనివాస్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్ దూడ మహేష్ కలువల సామ్యూల్ సంఘ పెద్దలు అంకరి కుమార్ మంథని ప్రసాద్ అందే రమేష్ చింతకుంట్ల ప్రేమ్ కుమార్ దాసరి సదానందం రామగిరి కుమార్ ఈర్ల సదానందం అంకరి ప్రకాష్ తో పాటు తదితరు పాల్గొన్నారు.